http://www.howtoexam.com

THIS PAPER CONSISTS OF 12 PAGES
(EXCLUDING COVER PAGE)

S-20

ENTRANCE EXAMINATION 2010

# M.A. TELUGU

**Time: 2 Hours** **Max.Marks.100**

**HALL TICKET NO.**

1. Enter your Booklet Code and Hall Ticket Number in the appropriate space provided above and on the OMR answer sheet also without fail.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their answer book or objective paper or OMR Answer sheet.
3. Answers are to be marked on the OMR answer sheet following the instructions provided thereupon
4. There are 100 objective type questions in this paper. All are compulsory to all. Each question is worth ONE MARK.
5. Hand over both the question paper booklet and OMR Answer sheet at the end of the examination.
6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself/space provided at the end of the booklet.

**AWARD OF MARKS**

**Marks secured =**

HowToExam.com

Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com

M.A. TELUGU – 2010 S- 20

OBJECTIVE TYPE QUESTIONS (MARKS – 100)

కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి . వాటిలో ఒక్కటే సరియైన సమాధానం ఉంటుంది .దాన్ని గుర్తించి O.M.R. షీట్ లో నింపండి.

1.) కన్యాశుల్కం నాటకంలో ఒక పాత్ర –

A . మంజువాణి B. మధురవాణి C. శుకవాణి D.దివ్యవాణి

2.) మాభూమి నాటకంలోని ప్రధానసమస్య -

A. భూమి సమస్య B. కుల సమస్య C. రాజకీయ సమస్య D. సాంస్కృతిక సమస్య

3.) హరిశ్చంద్ర నాటకంలో ఒక పాత్ర –

A . శుచిముఖి B. చంద్రముఖి C. కలకంఠి D. కలహాకంఠి

4.) శ్రీ కపిలవాయి రామనాథశాస్త్రి –

A . ప్రసిద్ధ అనువాదకుడు B. ప్రసిద్ధ విమర్శకుడు

C. ప్రసిద్ధనటుడు D. ప్రసిద్ధనవలాకారుడు

5.) పాండవవిజయం నాటకాన్ని రచించిన వారు -

A . ఘంటసింగన నందిమల్లన B. పింగళి కాటూరి కవులు

C. తిరుపతి వెంకటకవులు D. కొప్పరపు కవులు

6.) సంస్కృత నాటకాలను తెలుగులోకి అనువదించిన ప్రప్రథములు -

A . కోరాడరామచంద్రశాస్త్రి B. కోలాచలం శ్రీనివాసరావు

C. వావిలాల వాసుదేవ శాస్త్రి D.స్థానం నరసింహారావు

7.) బళ్ళారి రాఘవ -

A . ప్రసిద్ధసాహిత్యకారుడు B.సుప్రసిద్ధ విమర్శకుడు C. నాటకరచయిత D. నటుడు

8.) హాస్య బ్రహ్మ బిరుదాంకితులు –

A . మునిమాణిక్యం నరసింహారావు B. చిలకమర్తి లక్ష్మీ నరసింహారావు

C. భమిడిపాటి-కామేశ్వర రావు D. మొక్కపాటి నరసింహారావు



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



9.) అసమాపక క్రియ అంటే అర్థం -

A. వాక్యంలో ముఖ్యంగా వాడబడే క్రియ B. పనిపూర్తికాకపోవటాన్ని తెలిపే క్రియ

C. నామవాచకాన్ని గుర్తించే క్రియాపదం D. వాక్యాన్ని పూర్తి చెయ్యలేని క్రియ

10.) బండికి రెండు చక్రాలు ఉన్నాయి అనే వాక్యంలో 'బండి'

A. పదం B. ప్రత్యయం C. ఉపపదం D. ప్రాతిపదిక

11.) వాక్యం అనడానికి ఈలక్షణం ఉండాలి -

A. కర్త కర్మ క్రియలు B.విభక్తిప్రత్యయాల వాడుక

C. పదాలమధ్య ఆకాంక్ష D.అర్థవంతమైన పదాలు

12.) ఈ క్రింది పదాలలో అక్షర దోషం ఉన్న పదం -

A. స్మశానం B.శ్రుతి C. ద్రుతం D.విద్యార్థులు

13.) కిందివాటిలో సవర్ణదీర్ఘసంధికి ఉదాహరణకాని రూపం –

A. విద్యా+ అర్థి B. గ్రంథ + ఆలయం C. మజ్జిగ +అన్నం D. దేవ+ అరి

14.) చరణంలోని మొదటి నాలుగు అక్షరాలు లఘువులుగా ఉండే పద్యం –

A. చంపకమాల B.మత్తకోకిల C.తరలం D.మహాస్రగ్ధర

15.) అన్ని చరణాలకు ఒకే లక్షణం వర్తించని పద్యాలు-

A. కందం- ఆటవెలది B.ఆటవెలది –తేటగీతి C. సీసం- ద్విపద D.మధ్యాక్కర- మధురాక్కర

16.) జాతి అనే ఛందస్సుకు చెందిన పద్యం -

A.సీసం B. తేటగీతి C. కందం D. శార్దూలం

17.) గతకాలము మేలు వచ్చుకాలముకంటెన్ ఈ పద్యపాదం ఏకవి రచించినది –

A.తిక్కన B. నన్నయ C. పాల్కురికి సోమన D. నన్నెచోడుడు



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com

S-20

18.) ఎర్రన రచించిన పురాణం -

A. స్కాందపురాణం B. బ్రహ్మాండపురాణం C. శివపురాణం D. నృసింహాపురాణం

19.) నాచన సోమననుంచి ఉత్తరహరివంశాన్ని అంకితం పొందినది -

A. తిక్కన B. ప్రోలయవేమారెడ్డి C. హరిహరనాథుడు D. పెదకోమటి వేమారెడ్డి

20.) శ్రీనాథుడు మామిడి సింగనామాత్యునికి అంకితంచేసిన కావ్యం-

A. శృంగారనైషధం B. హరవిలాసం C. పల్నాటి వీరచరిత్ర D. శివరాత్రిమాహాత్మ్యం

21.) రాజుల్ మత్తులు వారి సేవ నరకప్రాయంబు అన్న కవి -

A. ధూర్జటి B. తెనాలి రామకృష్ణుడు C. శ్రీనాథుడు D. పోతన

22.) పూతమెరుంగులున్ పసరుపూపబెడంగులు అనే పద్యమాలికను చెప్పిన కవి -

A. తెనాలి రామకృష్ణుడు B. శ్రీకృష్ణదేవరాయలు C. పెద్దన D. పింగళి సూరన

23.) రంగాజమ్మ ఇతని ఆస్థాన కవయిత్రి –

A. రఘునాథ భూపాలుడు B. విజయరాఘువ నాయకుడు C. శహాజీ D.అచ్యుత దేవరాయలు

24.) సింహాసన ద్వాత్రింశిక లోని కథలు -

A. 32 B. 33 C. 22 D. 23

25.) గుణనిధి కథ ఈకావ్యం లోది -

A. భీమఖండం B. కాశీఖండం C. శివరాత్రిమాహాత్మ్యం D.పాండురంగ మాహాత్మ్యం

26.) కూర్చెద ద్విపదలు కోర్కె దైవార అని చెప్పిన కవి –

A. అన్నమయ్య B. పాల్కురికి సోమన C. నాచన సోమన D.గోన బుద్ధారెడ్డి



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



27.) యుద్ధమల్లుని బెజవాడ శాసనంలోని ఛందస్సు -

A. ఉత్పలమాల B. సీసం C. మధ్యాక్కర D. కందం

28.) అక్షరమైత్రిరూపంలోని యతి చెల్లనిచోట కూర్చే మరొక యతిమైత్రి -

A. వ్యంజనయతి B. ప్రాసయతి C. స్వరయతి D. ఉభయ యతి

29.) ఏడు సూర్యగణాలమీద ఒకగురువు వచ్చే పద్యం -

A. తేటగీతి B. ఆటవెలది C. ఉత్సాహ D. రగడ

30.) ఋ వర్ణానికి రి రీ రె రే లతో యతిమైత్రి కుదిరిస్తే అది -

A. ఋత్వసంబంధవళి B. ఋత్వసామ్యవళి C. ఋవళి D. ఉభయవళి

31.) ఉపమేయంలో ఉపమానధర్మం ఆరోపిస్తే అది -

A. రూపకం B. ఉపమ C. ఉత్ప్రేక్ష D. ఉల్లేఖ

32.) ఈ క్రిందివాటిలో తాలవ్యాచ్చులు –

A. ఉ ఊ ఒ ఓ B. ఇ ఈ ఎ ఏ C. అ ఆ ఐ ఔ D. ఋ ఋదీర్ఘం

33.) శాస్త్ర ప్రకారం గ్రామ్యం అంటే –

A. జానపదుల భాష B. మాండలిక భాష C. వ్యావహారిక భాష D. లక్షణ విరుద్ధమైన భాష

34.) కురువృద్ధుల్ గురువృద్ధబాంధవులనేకుల్ సూచుచుండన్ ... అనే పద్యం ఈ రసానికి ఉదాహరణ-

A. రౌద్రం B. వీరం C. బీభత్సం D. అద్భుతం

35.) కర్మధారయ సమాసాలలో విశేషణవిశేష్యాలు -

A. వ్యధికరణాలు B. అభివ్యాపకాలు C. సమానాధికరణాలు D. వైషయికాలు



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



36.) పండు కి వ్యతిరేక భావార్థకం –

A. పండక B. పండమి C. పండడు D. పండని

37.) మునిమాణిక్యం నరసింహారావు సృష్టించిన పాత్ర -

A. మాణిక్యం B.ముత్యాలు C. కాంతం D.బంగారు

38.) దిగిరాను దిగిరాను దివినుంచి భువికి అన్నది -

A. దేవులపల్లి రామానుజరావు B. రాయప్రోలు సుబ్బారావు

C. దేవులపల్లి కృష్ణశాస్త్రి D. శ్రీరంగం శ్రీనివాసరావు

39.) ప్రహసనం -

A. వీరరస ప్రధాన రచన B. శృంగార రస ప్రధాన రచన

C. హాస్యరస ప్రధాన రచన D. శాంతరస ప్రధాన రచన

40.) నాయికానామంతో వెలసిన తెలుగు ప్రబంధం -

A. జాంబవతీ పరిణయమ్ B. సత్యావధూప్రీణనమ్ C. ఆముక్తమాల్యద D. కాదంబరీ

41.) యక్షగానాలలోని హాస్య పాత్ర -

A. చోపుదారు B. సింగడు C. కేతినాయుడు D. కటికీడు

42.) చిలకమర్తివారి బిరుదు -

A. ఆంధ్రా మిల్టన్ B. ఆంధ్రా షెల్లీ C. ఆంధ్రా కీట్స్ D. ఆంధ్రా షేక్స్పియర్

43.) అగ్నివీణ మీటిన కవి -

A. దాశరథి B. సోమసుందర్ C. అనిసెట్టి D. కుందుర్తి



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com

S-20

44.) ఈ కిందివారిలో చేతనావర్త కవి -

A. ఎల్లోరా B. ఇస్మాయిల్ C. సంపత్కుమార D. గుంటూరి శేషేంద్రశర్మ

45.) తెలుఁగు శబ్దం -

A. త్రిలింగశబ్దభవం B. సంస్కృత జన్యం C. తెనుఁగు శబ్దరూపాంతరం D. స్వతంత్రం

46.) అగు ధాతువు భూతకాలిక విశేషణ రూపం -

A. అయిన B. అవు C. కాన్ D. కాగాన్

47.) ఆంధ్ర భాషాభూషణము గ్రంథకర్త -

A. తిక్కన B. కేతన C. విన్నకోట పెద్దన D. సింగన

48.) మన రాష్ట్రాన్ని ఇన్ని భాషామండలాలుగా విభజించవచ్చు -

A. 2 B. 3 C. 4 D. 5

49.) తెలుగులో వెలుగులు గ్రంథ కర్త -

A. జి. ఎస్. రెడ్డి B. తూమాటి దోణప్ప C. చేకూరి రామారావు D. కేతు విశ్వనాథ రెడ్డి

50.) విన్నావా ముళ్ళపూడి వెంకటరమణా – ఈ పద్యపాదం

A. సీసం B. తేటగీతి C. ఆటవెలది D. కందం

51.) తమిళ భాష -

A. ఉత్తరద్రావిడం B. దక్షిణద్రావిడం C. మధ్య ద్రావిడం D. పూర్వద్రావిడం

52.) ఆంధ్ర శబ్దం మొదట -

A. భాషావాచకం B. దేశవాచకం C. జాతివాచకం D. రాజవాచకం



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



53.) ఐదు అనే సంఖ్యావాచకానికి బదులు ఏను వాడుకలో ఉన్న ప్రాంతం -

A. అదిలాబాద్- నిజామాబాద్ జిల్లాలు B. తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాలు

C. చిత్తూరు- కడప జిల్లాలు D. శ్రీకాకుళం- విశాఖజిల్లాలు

54.) పొద్దెక్కి నిద్రలేచాడు – అన్న వాక్యంలోని క్త్వార్థకం –

A. హేత్వర్థకం B. అప్యర్థకం C. కాలబోధకం D. కార్యబోధకం

55.) దక్కను కవుల చరిత్రను రాసినవారు -

A. కావలి వెంకట బొఱ్ఱయ్య B. కావలి వెంకట స్వామి C. శ్రీరామమూర్తి D. పరవస్తు రంగాచార్యులు

56.) జానపద కళాసంపద రచయిత –

A. తూమాటి దొణప్ప B. మిక్కిలినేని రాధాకృష్ణ C. జి.యస్. మోహన్ D. నేదునూరి గంగాధరం

57.) కేయూరబాహు చరిత్ర రచయిత -

A. మారన B. మంచన C. బద్దెన D. కేతన

58.) శివరాత్రి మాహాత్మ్యానికి మరోపేరు -

A. పండితారాధ్య చరిత్ర B. మరుత్తరాట్చరిత్ర C. సుకుమారచరిత్ర D. పలనాటి వీరచరిత్ర

59.) తెలుగులో తొలి స్వతంత్ర దండకం -

A. శ్యామలాదండకం B. శృంగారదండకం C. మూకాంబికాదండకం D. భోగినీదండకం

60.) అభినవ పోతనగా ప్రసిద్ధులు –

A. సి నా రె B. వట్టికోట ఆళ్వారుస్వామి C. వానమామలై వరదాచార్యులు D.పేర్వారం జగన్నాథం



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



61.) ఇది కాళోజీ నారాయణరావు రచన -

A. నా గొడవ B. గంగిరెద్దు C. పచ్చతోరణం D. అనంత సత్యాలు

62.) సమగ్ర ఆంధ్ర సాహిత్య రచయిత -

A. పింగళి లక్ష్మీకాంతం B. దివాకర్లవెంకటావధాని C. ఆరుద్ర D. మల్లంపల్లి సోమశేఖరశర్మ

63.) శ్రీ శ్రీ రాసిన అనంతం -

A. కవితా సంకలనం B. వ్యంగ్యకవిత C. విమర్శవ్యాసం D. ఆత్మకథ

64.) చివరకు మిగిలేది నవలా రచయిత -

A. గోపీచంద్ B. బుచ్చిబాబు C. చలం D. విశ్వనాథ

65.) నాటకశిల్పం గ్రంథ రచయిత -

A. వల్లంపాటి వెంకటసుబ్బయ్య B. మొదలి నాగభూషణ శర్మ

C. త్రిపురనేని మధుసూదనరావు D. కె. సంజీవరావు

66.) వసంత ఋతుగానంతో నాటకం మొదలైతే – ప్రధానరసం

A. వీరం B. శృంగారం C. హాస్యం D. రౌద్రం

67.) కావ్యానికి శోభను కలిగించేవి గుణాలు అని చెప్పినవాడు -

A. వామనుడు B. దండి C. భరతుడు D. విశ్వనాథుడు

68.) భావగీతాల సంపుటి ప్రభవ రచయిత -

A. రాయప్రోలు B. కృష్ణశాస్త్రి C. శ్రీరంగం శ్రీనివాసరావు D. నాయని సుబ్బారావు



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



69.) మో పూర్తి పేరు -

A. వేగుంట మోహన ప్రసాద్ B. మోహనరావు C. సిద్ధార్థ D. తిరుపతిరావు

70.) Aesthetics అనే శబ్దానికి అర్థం-

A. ఇంద్రియానుభూతులకు సంబంధించినది B. మానవ ఆవిర్భావానికి సంబంధించినది

C. ఛందస్సంబంధమైనది D. కావ్యదృక్పథానికి సంబంధించినది

71.) తెలుగు జానపదగేయ సాహిత్యంపై విశేష పరిశ్రమ చేసినవారు-

A. ఆరుద్ర B. బిరుదురాజు రామరాజు C. అక్కిరాజు ఉమాకాంతపండితులు D.పింగళి లక్ష్మీకాంతం

72.) ఈ కింది సమూహంలో ఇమడని పాత్ర -

A. గుణనిధి B. నిగమశర్మ C. మాలదాసరి D. సుకుమారుడు

73.) శ్రీకృష్ణదేవరాయల సభాభవనం పేరు -

A. భువనవిజయం B. మలయకూటం C. చిత్రకూటం D. రాజసౌధం

74.) స్వరోచి పాత్ర కలప్రబంధం -

A. వసుచరిత్ర B. ఆముక్తమాల్యద C. మనుచరిత్ర D. కళాపూర్ణోదయం

75.) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు - రేడియో వ్యాఖ్యాతగా ఈపేరుతో ప్రసిద్ధులు-

A. కరుణ శ్రీ B. స్ఫూర్తి శ్రీ C. ఉష శ్రీ D. శశి శ్రీ

76.) ఆవు -పులి కథ ఉన్న కావ్యం -

A. భోజరాజీయం B. సింహాసన ద్వాత్రింశిక C. కేయూరబాహు చరిత్ర D. హంసవింశతి



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



77.) అత్యాచారము – ఇక్కడి సంధి -

A. సవర్ణదీర్ఘం B. యణాదేశం C. యడాగమము D. అయవాదేశం

78.) కాదనకిట్టిపాటి యుపకారము --- ఇక్కడి యతి

A.స్వరవళి B. అఖండవళి C. ఎక్కటియతి D. వర్గజయతి

79.)ఏమేమీ – ఇక్కడ పదవిభాగం -

A. ఏమి + ఏమీ B. ఏమీ + ఏమి C. ఏమీ + ఏమీ D. ఏమి + ఏమి

80.) జనకః సీతాం దదౌ – ఈవాక్యంలో ఉండవలసిన పదం -

A. రామస్య B. రామాత్ C. రామేణ D. రామాయ

81.)అయి గిరినందిని --- ఈ శ్లోకభాగంలో అయి అనేది -

A. క్వార్థకం B. సంబంధార్థకం C. సంబోధనార్థకం D. పాదపూరకం

82.) గర్భగుడి – అనేది

A. సిద్ధసమాసం B. సాధ్యసమాసం C. మిశ్రసమాసం D. వైరిసమాసం

83.) సంతకించెను అనే క్రియాపదంలోది -

A. తత్సమధాతువు B. తద్భవధాతువు C. ఆచ్ఛికధాతువు D. నామధాతువు

84.) మూడు అచ్చులున్న పదంలో రెండవ అచ్చుకి వ్యాకరణ సంజ్ఞ -

A. ఉత్తమం B. ఉపోత్తమం C. ఉపధ D. ఉపోపధ

85.)పురుషసింహుడు అనే సమాసం -

A. ఉపమాన పూర్వపదం B. ఉపమేయ పూర్వపదం C. విశేషణోభయపదం D. సంభావన పూర్వపదం



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



86.) అన్యపదార్థ ప్రధానమైన సమాసం -

A. తత్పురుష B. కర్మధారయ C. ద్విగువు D. బహువ్రీహి

87.) రామయోః – అనేది షష్ఠీ ద్వివచనం, ఇంకా - -

A. ప్రథమాద్వివచనం B. ద్వితీయా ద్వివచనం C. పంచమీద్వివచనం D. సప్తమీ ద్వివచనం

88.) కోపంతో భర్తను తిట్టిపోసి ఆనక దిగులుపడే నాయిక -

A. స్వాధీనపతిక B.ఖండిత C. విరహోత్కంఠిత D. కలహాంతరిత

89.) ఇది దశవిధ రూపకాలలో ఒకటి -

A. నాంది B. ప్రస్తావన C. విష్కంభం D. వీథి

90.) లక్షణావృత్తి , వ్యంజనావృత్తి . మూడవ శబ్దవృత్తి -

A. కృద్వృత్తి B. సమాసవృత్తి C. తద్ధితవృత్తి D. అభిధావృత్తి

91.) పోతనచేత భాగవతం పలికించిన విభుడు -

A. శ్రీకృష్ణుడు B. రామభద్రుడు C. సింగభూపాలుడు D. ప్రౌఢదేవరాయలు

92.) క్రీడాభిరామంలో వర్ణించిన నగరం -

A. వినుకొండ B. ఏకశిలానగరం C. విజయనగరం D. కొండవీడు

93.) శ్రీమదాంధ్ర మహాభాగవతం -

A. పురాణం B. ఇతిహాసం C. కావ్యం D. ప్రబంధం

94.) వీరిలో కలహ భోజనుడు -

A. నారదుడు B. తుంబురుడు C. హయగ్రీవుడు D.ఉత్తానపాదుడు

HowToExam.com



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice

http://www.howtoexam.com



95.) శృంగారనైషధం లో లేని పాత్ర -

A. ఇంద్రుడు B. యముడు C. భీముడు D. నకులుడు

96.) యజ్ఞం కథా రచయిత -

A. చే రా B. కా రా C. రా రా D. చా సో

97.) సిప్రాలి – అంటే

A. సిరిసిరి మువ్వలు B. ప్రాసక్రీడలు C. లిమరిక్కులు D. అన్నీ

98.) కావ్య రచనాకాలాన్ని పేర్కొన్న మొట్టమొదటి కవి -

A. యథావాక్కుల అన్నమయ్య B. కృష్ణమాచార్యులు C. శ్రీనాథుడు D.పింగళి సూరన

99.) శ్రీ శ్రీ ఖడ్గసృష్టి గ్రంథనామానికి ప్రేరణ -

A. వేములవాడభీమకవి చాటువు B. భజగోవిందస్తోత్రం C. ముకుందమాల D. శ్రీనాథుని చాటువు

100.) జ్వాల పత్రిక సంపాదకుడు -

A. కొంపెల్ల విశ్వేశ్వర రావు B. కొడవటిగంటి కుటుంబరావు

C. ముద్దుకృష్ణ D.చాగంటి సోమయాజులు

HowToExam.com



Entrance exam, Placement and university exam paper, Company jobs and notice